క్లుప్తంగా

డీటీలుగా మహేష్, విజయదుర్గ


మోరంపూడి మహేష్


కత్తుల విజయదుర్గ

నరసాపురం: నరసాపురం మండల డిప్యూటీ తహసీల్దార్లుగా (సివిల్ సప్లయీస్, ఎన్నికలు) మోరంపూడి మహేశ్వరరావు (మహేష్), కత్తుల విజయదుర్గలు ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. మహేష్ ఉండి మండలం సివిల్ సప్లయీస్ డీటీగా పనిచేస్తూ డిప్యూటేషన్‌పై ఇక్కడికి వచ్చారు. విజయ దుర్గ భీమవరంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై నరసాపురం ఎన్నికల డీటీగా వచ్చారు. వీరిని చౌక డిపో డీలర్ల సంఘం నాయకులు, డీలర్లు, బీఎల్‌ఓలు తదితరులు కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందించారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధుల ఆదేశాలకు అనుగుణంగా దిగువ స్థాయి సిబ్బంది సహకారంతో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తామని డీటీలు పేర్కొన్నారు.

ప్రొటోకాల్ పాటించని అధికారులు


పెచ్చెట్టి నరసింహమూర్తి

పెనుమంట్ర: సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల్లో అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులను విస్మరిస్తున్నారని పెనుమంట్ర మండల పాలమూరు గ్రామ ఎంపీటీసీ సభ్యుడు పెచ్చెట్టి నరసింహమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిషత్ ద్వారా మార్చి 15న జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో 18 గ్రామాల్లోనూ 47 వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.1.37 కోట్లు ఖర్చు కాగల ప్రతిపాదనలు మండల పరిషత్ అధ్యక్షులు కర్రి వెంకట్ నారాయణ రెడ్డి (వాసు రెడ్డి) అధ్యక్షతన ప్రతిపాదనలు రూపొందించి, నిధులను కేటాయించినట్టు చెప్పారు. వీటిలో రూ.10.40 లక్షలు పాలమూరు గ్రామానికి, తన పరిధిలో రూ.5 లక్షలతో చేపడుతున్న ఇందిరమ్మ కాలనీల సీసీ డ్రైయిన్ నిర్మాణ పనులకు మంగళవారం అనధికార ప్రజాప్రతినిధులతో శంకుస్థాపన చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి తనను పిలవకుండా ప్రోటోకాల్ విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అధికారులపై చర్యలు తీసుకోవాలని నరసింహమూర్తి ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

వైకల్య నిర్ధారణ పరీక్షలు

పాలకొల్లు సెంట్రల్: సదరన్ సర్టిఫికెట్ కోసం సచివాలయాలు, మీ సేవ కేంద్రాల ద్వారా వివిధ ప్రాంతాల్లో శ్లాట్ బుక్ చేసుకున్న 33 మందికి పాలకొల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం ఎముకలు, ఫిజియోథెరపీ వైద్యులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు డిజిబుల్ పర్సంటేజీను పారామీటర్‌కు అనుగుణంగా పరిశీలించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. సదరన్ సర్టిఫికెట్ పరిశీలనలో డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం

పెనుగొండ: మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వడలి సర్పంచ్ కాసాని విజయలక్ష్మి అన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా చిన్న, సన్నకారు రైతుల ఆర్థికాభివృద్ధికి పండ్లు మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, సచివాలయ కార్యదర్శి గణేష్, ఉప్పలపాటి రామకృష్ణ, ఉప్పలపాటి చంటిలు పాల్గొన్నారు.

కళాశాలలో దుస్తుల పంపిణీ

పాలకొల్లు సెంట్రల్: చాంబర్స్ ఇంటర్, డిగ్రీ, పీజీ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు అత్యం సుబ్బయ్య సత్రం ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. మంగళవారం కళాశాలలో సత్రం నిర్వాహకులు అత్యం సుబ్రహ్మణ్యం, చరణ్‌లు విద్యార్థులకు దుస్తులు అందజేశారు. కళాశాల చైర్మన్ కారుమూరి వెంకట నరసింహరావు, సెక్రటరీ సీతారామరాజు, ట్రెజరర్ రేపాక ప్రవీణ్‌భాను, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.నరసింహరావు పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి వాటర్ ప్యూరిఫయర్ బహూకరణ


వాటర్ ప్యూరిఫయర్ బహూకరిస్తున్న గాంధీ

యలమంచిలి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.25 వేలు విలువైన వాటర్ ప్యూరిఫయర్‌ను గ్రామానికి చెందిన తమ్మినీడి గాంధీ మంగళవారం అందజేశారు. ఆరోగ్య కేంద్రంలో వాటర్ ప్యూరిఫయర్ ఏర్పాటుచేసి దాని గ్యారంటీ కార్డును వైద్యాధికారి సతీష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దాతకు డాక్టర్ సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ జీవీవీ సత్యనారాయణ, ఫార్మాసిస్ట్ మేడికొండ రామదాసు, హెల్త్ అసిస్టెంట్ గుబ్బల జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదల గుండెల్లో వైఎస్ పదిలం

వాడవాడలా ఘనంగా వైఎస్ జయంతి


నరసాపురం : వైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళులర్పిస్తున్న నేతలు


పాలకొల్లు సెంట్రల్: గాంధీబొమ్మల సెంటర్ వద్ద కేక్ కట్‌చేస్తూ..


పెనుగొండ : ఆచంటలో పేదలకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

నరసాపురం: పేదల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఎప్పటికీ పదిలంగా ఉంటారని వైఎస్సార్ సీపీ నరసాపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ గూడూరి ఉమాబాల అన్నారు. రాజశేఖరరెడ్డి 76వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. తొలుత రైల్వే స్టేషన్ రోడ్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. అనంతరం ర్యాలీగా స్టీమర్ రోడ్డు జంక్షన్‌కు వెళ్లి అక్కడున్న వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమాబాల మాట్లాడుతూ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలతో పేదలకు అండగా నిలిచారని గుర్తుచేశారు. పాలన అంటే వైఎస్ ముందు తరువాత అనే విధంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపారని వివరించారు. వైఎస్ ఆశయ సాధనకు వైఎస్సార్ సీపీకి చెందిన ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

రక్తదాన శిబిరం

వైఎస్ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 87 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, పార్టీ కేంద్ర పాలకమండలి సభ్యుడు పీడీ రాజు, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెండ్ర వీరన్న, ఎంపీపీ మైలాబత్తుల సోనీ, జెడ్పీటీసీలు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాబ్జి, సీనియర్ నేతలు వైకేఎస్, పప్పుల రామారావు, చాగంటి సత్యనారాయణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు కామన బుజ్జి, మొగల్తూరు మండల అధ్యక్షుడు కర్రి ఏసుబాబు, షేక్ బులిమస్తాన్, పోలిశెట్టి గోపీనాథ్, బర్రి శంకరం, తిరుమాని నాగరాజు, అంద్రాజు చల్లారావు, బందన పూర్ణచంద్రరావు, ఉంగరాల రమేష్, చినిమిల్లి చందు, పాలపర్తి బోస్, ఎండీ బాషాఖాన్, కావలి నాని, ద్వారా ప్రసాద్, కడలి పెద్దిరాజు, కాకిలేటి ఆనంద్, వల్లభూని శేఖర్, యర్రా శ్రీను, సఖినేటిపల్లి సురేష్, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నరసాపురం మండలంలో..

నరసాపురం రూరల్: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని నరసాపురం మండలంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు వైఎస్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. లక్ష్మణేశ్వరం ప్రధాన కూడలి, లిఖితపూడి, చిట్టవరం గ్రామాల్లోని వైఎస్ విగ్రహాల వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ ఉంగరాల రమేష్ నాయుడు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా వైఎస్సార్ అని, ఆయన ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసుకున్నారని గుర్తుచేశారు. కార్యక్రమాల్లో కాకిలేటి ఆనందకుమార్, తాడి లక్ష్మణరావు, నక్కా లక్ష్మీనారాయణ, కోళ్ల శ్రీనివాస్, చల్లా సత్యనారాయణ, జక్కంపూడి నాని, ఏలూరి కుమార్‌రత్నం, కుడిపూడి చామంతి పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

మొగల్తూరులో ఘనంగా..

మొగల్తూరులోని రాజశేఖరరెడ్డి విగ్రహానికి జెడ్పీటీసీ తిరుమాని బాపూజీ, పార్టీ మండల అధ్యక్షుడు రేవు నారాయణమూర్తిల ఆధ్వర్యంలో పలువురు నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని పలు గ్రామాలతో పాటు, పేరుపాలెం బీచ్‌లో ఉన్న వైఎస్ కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పట్టణ అధ్యక్షుడు కుక్కల కృష్ణమోహన్, పడవల సత్యనారాయణ, తన్నీడి గిరి, పాలా రాంబాబు, రేవు రాంబాబు, బాలం నాగమల్లేశ్వరరావు, బొడ్డుపల్లి సుబ్బారావు, కొండా ఆదాము, మద్దూరి పెద్దిరాజు, లక్కు, నారాయణరావు, సీహెచ్ ఆంజనేయులు, కరిశ్ల ముక్తేశ్వరరావు, బొక్కా నాగరాజు, కుక్కల మణి, మోటూరి కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

జన హృదయ నేతకు జన నీరాజనం

పాలకొల్లు సెంట్రల్: చనిపోయి కూడా నేటికీ ప్రజల హృదయాల్లో జీవించడం వైఎస్ రాజశేఖరరెడ్డికే సాధ్యమైందని వైఎస్సార్ సీపీ నరసాపురం పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. మంగళవారం పాలకొల్లు నియోజకవర్గంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ స్థానిక కార్యాలయంలో మురళీకృష్ణంరాజు రాజన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీబొమ్మల సెంటర్‌లోని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఎన్ఆర్ఐ ఫౌండేషన్ కువైట్ వారి ఆధ్వర్యంలో స్థానిక అంజలి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం చేశారు.

సంక్షేమ ప్రదాత

ఈ సందర్భంగా మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి వారి హృదయాల్లో నేటికి గూడుకట్టుకుని ఉన్న ఏకైక నేత వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన అమలు చేసిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంటు వంటి పథకాలు దేశానికే ఆదర్శనీయమన్నారు. వైఎస్సార్ బాటలోనే ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారని వివరించారు. నేడు కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరకాలానికే ప్రజలకు విరక్తి పుట్టిందని, ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూస్తున్నారని చెప్పారు. గుణ్ణం నాగబాబు మాట్లాడుతూ తాను ఇన్‌చార్జిగా ఉండగా రాజశేఖరరెడ్డి పట్టణ ప్రజలకు సొంతింటి కల నెరవేర్చాలనే సంకల్పంతో పట్టణ పరిసరాల్లో 70 ఎకరాలు భూమిని కొనుగోలు చేశామని గుర్తుచేశారు. ఆ భూముల్లోనే టీడీపీ నేతలు టిడ్కో గృహాలు అంటూ ప్రజలను ఊరించి పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. చెల్లెం ఆనందప్రకాష్ మాట్లాడుతూ ప్రజలతోనే ఉంటూ ప్రజలకోసమే శ్రమించిన వ్యక్తి వైఎస్సార్ అని అన్నారు. యడ్ల తాతాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిపక్షాలను కేసులతో బెదిరించి పోలీసులతో పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. కుమారదత్తాత్రేయ వర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ రాజన్న పాలన రావాలంటే కూటమి ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి గుడాల గోపి భార్య మంగతాయారు, ఎంపీపీ యినకొండ ధనలక్ష్మి, రవికుమార్, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు, ఉచ్చుల స్టాలిన్, పెన్మెత్స ఏసురాజు, కొత్రపాటి వీరాస్వామి, కర్రా జయసరిత, మద్దా చంద్రకళ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహా 'సంక్షేమ' నేత డాక్టర్ వైఎస్సార్

పెనుగొండ: పేదలకు సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో అందించిన అపర భగీరథుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఆచంట నియోజకవర్గ సమన్వయ కర్త మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తనయుడు నరసింహరాజు (నరేష్ రాజు) అన్నారు. మంగళవారం మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఆచంటలో వైఎస్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. వైఎస్సార్ సేవలు, ఆయన ఘనతను గుర్తుచేసుకున్నారు. పార్టీ ఆచంట పరిశీలకుడు ఖండవల్లి వాసు, జెడ్పీటీసీలు గుంటూరి పెద్దిరాజు, కర్రి గౌరీ సుభాషిణీ, మాజీ జెడ్పీటీసీ ముప్పాళ వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్లు జక్కంశెట్టి చంటి, గూడూరి దేవేంద్రుడు, నల్లిమిల్లి వేణుప్రతాపరెడ్డి (బాబీ రెడ్డి), పిల్లి నాగన్నలు, రాష్ట్ర కార్యదర్శులు మేడపాటి చంద్రమౌళీశ్వర రెడ్డి, సత్తి వెంకటరెడ్డి, దంపనబోయిన బాబూరావు, ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, సర్పంచ్‌లు కోట సరోజినీ వెంకటేశ్వరరావు, బుర్రా రవికుమార్, జక్కంశెట్టి శ్రీరాములు, ధర్మారెడ్డి పార్టీ నాయకులు చింతపల్లి గురుప్రసాద్, పలివెల శ్రీను, కర్రి వేణుబాబు, భూపతిరాజుశ్రీనివాస రాజు, పెచ్చెట్టి సత్యనారాయణ, గణేషుల సుబ్బారావు, ముత్యాల నాగేశ్వరరావు, కలగట సాగర్, కేశవరపు గణపతి, అల్లం భాస్కర రెడ్డి, కుక్కల కిరణ్‌కుమార్, పుచ్చకాయల నాగార్జున, మన్నే సుబ్బారావు, నంబూరి రాజా, కొవ్వూరి చిన్న, ఏనుగుపల్లి వరప్రసాద్, బూణ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

నాయకుడు వైట్ల కిషోర్ ఆధ్వర్యంలో ఆచంటలో కేక్ కట్‌చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. శేషమ్మ చెరువు, కొడమంచిలి, పెనుమంచిలి, కోడేరు, భీమలాపురం, వల్లూరు, ఆచంట వేమవరం గ్రామాలు, పోడూరు మండలం తూర్పుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో, గుమ్ములూరు, పోడూరు, కవిటం గ్రామాల్లోనూ వైఎస్ జయంతి వేడుకలు నిర్వహించారు.

వైఎస్సార్ కూడలిలో..

పెనుగొండలోని డాక్టర్ వైఎస్సార్ కూడలిలో వైఎస్సార్ జయంతి సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు (పెద్ద), పార్టీ రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, మండల కన్వీనర్ నల్లిమిల్లి వేణుప్రతాపరెడ్డి (బాబి), జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, నాయకులు పోడూరి రామయ్య, పలివెల శ్రీను, తిక్కిరెడ్డి పవన్‌కుమార్, జెంట్రీ శ్రీను, ఆసు నగరి, చరణ్ రెడ్డి, చెవ్వేటి రాజు, బాబూరావు, మురళీ, వెలగల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఇలపర్రులో జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ పడపట్ల పద్మనాగేశ్వరి, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, సాదే గోపాలం, శీలం లక్ష్మి, పులిదిండి మోహనరావు, దిడ్ల వెంకట్రావు, గున్నం లాజరు, జగనన్న యూత్ సభ్యులు పాల్గొన్నారు. కొఠాలపర్రులో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు కాకిలేటి బాపిరాజు, దివి గణపతి, కొమ్మిరెడ్డి త్రిమూర్తులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సిద్ధాంతం, నడిపూడి, దేవ గ్రామాల్లోనూ వైఎస్ జయంతి వేడుకలు నిర్వహించారు.

రాజన్న ఆశయ సాధన జగన్‌తోనే సాధ్యం

పెనుమంట్ర: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధన మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వక్తలు పేర్కొన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా పెనుమంట్ర మండలంలోని ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకులు కట్ చేశారు. ఎస్ ఇల్లిందలపర్రు గ్రామంలో ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, మార్టేరులో జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణి మాట్లాడుతూ వైఎస్సార్ ప్రవేశపెట్టి అమలు చేసిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల కారణంగా ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచారని తెలిపారు. ఆయా గ్రామ కమిటీల అధ్యక్షులు తాడి రాజారెడ్డి, కేఎస్ భాస్కర రెడ్డి, కర్రి గోపాలకృష్ణారెడ్డి, కొవ్వూరి చిన్నారెడ్డి, కలిదిండి దినేష్‌రాజు, దాట్ల చంటిరాజు, ద్వారంపూడి వెంకట నారాయణరెడ్డి, చిలుకూరి హరివర్మ, కొవ్వూరి బ్రహ్మేశ్వరరెడ్డి అధ్యక్షతన జయంతి వేడుకలు నిర్వహించారు. యువ నాయకులు చెరుకువాడ నరసింహరాజు(నరేష్), సీనియర్ నాయకులు దాట్ల విశ్వనాథరాజు, అల్లం బులిరెడ్డి, సత్తి వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్‌లు వనుం సూర్యనారాయణ, తమనంపూడి వీర్రెడ్డి, గూడూరి దేవేంద్రుడు, తాడిపర్తి ప్రియాంక, ముదునూరి నాగరాజు, బుర్రా రవికుమార్, ఎంపీటీసీ సభ్యులు చింతపల్లి మంగతాయారు, గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, పెచ్చెట్టి నరశింహమూర్తి, మాండ్రు శాంతకుమారి, ఈది అనితా ప్రవీణ్, వాసంశెట్టి కిరణ్, మాజీ సర్పంచ్‌లు తాడి అరుణకుమారి, కొవ్వూరి విజయశ్రీ వెంకటేశ్వరరెడ్డి, అల్లం భాస్కర్‌రెడ్డి, యువనాయకులు పడాల సతీష్‌రెడ్డి, గుడిమెట్ల ఎల్లారెడ్డి, ఎస్సీసెల్ నాయకుడు నల్లమిల్లిగోపి, బీసీ సెల్ నాయకుడు దొంగ దుర్గా ప్రసాద్, ఉప సర్పంచ్‌లు కర్రి వేణుబాబు, భూపతిరాజు శ్రీనివాసరాజు, కొవ్వూరి సుబ్బిరెడ్డి, తదితర నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్


యలమంచిలి : మండల పరిషత్ కార్యాలయం వద్ద నివాళులు

యలమంచిలి: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగిందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్‌బాబు అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఎంపీపీ ఇనుకొండ ధనలక్ష్మీ రవికుమార్, పార్టీ నాయకులతో కలిసి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచుల చాంబర్ అధ్యక్షులు కవురు గోపి, ఆర్యపేట సర్పంచ్ మేడిది జ్ఞానమణి, మాజీ ఎంపీపీ రావూరి వెంకట రమణ బుజ్జి, బోనం బులివెంకన్న, ఇలపకుర్తి నరసింహారావు (పండు), గుర్రాల వెంకట్రావు, గంధం సత్యకీర్తి, అడబాల రామ్మోహనరావు, మానుకొండ సోమరాజు, పొత్తూరి రంగరాజు, కుక్కల బాలచంద్రన్, పోలుకొండ ఏలియా భక్తసింగ్, పెంటపాటి నూకరాజు, దొంగ విజయ కుమార్, బొంతు వెంకట కర్ణారెడ్డి, పెచ్చెట్టి రాంబాబు, సిర్రా నాగరాజు, వడ్డి వసంతం, మల్లుల బుజ్జి, మామిడిశెట్టి చినబాబు, పాలపర్తి సందీప్, మల్లులు కొండ, దిడ్ల కుమార్, కొక్కిరిగడ్డ రాజేంద్ర, గుబ్బల వాసు, గణపాబత్తుల ఏసుబాబు, ఇంజేటి సత్యనారాయణ, గుడాల సురేష్, కళ్యాణం గంగాధరరావు, కడిమి బాలు, బుంగ జయరాజు, కాండ్రేకుల బాబీ, బొంతు రత్నరాజు, వలవల ధర్మారావు, తోట సుబ్బారావు, పాక సత్యనారాయణ, ఇనుకొండ చిన్న, రావూరి రామకృష్ణ, మంద హరికుమార్, అనిశెట్టి ధర్మారావు, దొంగ సుబ్బారావు, పితాని కేశవరావు, పితాని బోస్, కొయ్యే నాగేశ్వరావు, దొంగ రామకృష్ణ, జడ్డు నాగరాజు, ముప్పిడి కుమార్, తానేటి శ్రీను, పాకా సత్యనారాయణ, దొమ్మేటి శ్రీను, గోనిపాటి బాబూరావు, గుబ్బల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


నరసాపురం రూరల్: లిఖితపూడిలో నివాళులర్పిస్తున్న నేతలు


నరసాపురం రూరల్: చిట్టవరంలో నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు



పాలకొల్లు సెంట్రల్: పార్టీ కార్యాలయంలో నివాళలర్పిస్తున్న పార్టీ నాయకులు


పెనుగొండ : డాక్టర్ వైఎస్సార్ జయంతి వేడుకలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు


పెనుగొండ : పార్టీ తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో నివాళుర్పిస్తున్న నాయకులు


పెనుగొండ : ఆచంటలో వైఎస్సార్ సీపీ సీనియర్ కార్యకర్తకు సత్కారం


నరసాపురం : వైఎస్సార్ జయంతి సందర్భంగా రక్తదానం చేస్తున్న నాయకులు


పెనుమంట్ర : వెలగలవారిపాలెంలో కేకు కట్ చేస్తున్న నాయకులు

గీత కార్మికులకు న్యాయం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న నరసింహమూర్తి

పెనుగొండ: చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా గీత కార్మికులకు న్యాయం చేయలేదని ఏపీ కల్లు గీత కార్మిక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి ఆరోపించారు. మంగళవారం ఆచంటలో ఆచంట, పోడూరు మండలాల గీత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 14న నిర్వహించే జిల్లా కలెక్టరును కలిసే కార్యక్రమానికి గీత కార్మికులు తరలి రావాలన్నారు. కేరళ రాష్ట్రంలో ఉన్న ఎక్సైజు పాలసీ ఏపీలో అమలు చేయాలని కోరారు. సమావేశంలో బొంతు శ్రీనివాస్, బొక్క చంటి, గుబ్బల రామస్వామి, జక్కంశెట్టి సత్యనారాయణ, ఆరేపల్లి వెంకట నారాయణ, బండి సత్యనారాయణ, కేతా నాగార్జున బరిసెట్టి నాగేశ్వరరావు, పెచ్చెట్టి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేద్దాం

పెనుగొండ: బుధవారం నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిద్ధాంతం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు కంకిపాటి లక్ష్మీ కుమారి పిలుపునిచ్చారు. మంగళవారం సిద్ధాంతం పీహెచ్‌సీలో సమ్మె నోటీసు ఇచ్చి మద్దతు ప్రకటించారు. సీఐటీయూ నేత ఎస్ వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

నేడు అధికారులకు శిక్షణ

నరసాపురం రూరల్: నరసాపురం మండలంలోని సంబంధించి పంచాయతీల అభివృద్ధి సూచికలను తయారు చేసేందుకు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ గాదిరాజు రామకృష్ణంరాజు తెలిపారు. శిక్షణకు అధికారులు, సచివాలయ సిబ్బంది హాజరవుతారని పేర్కొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

పాలకొల్లు సెంట్రల్: స్థానిక కొత్తపేట ఆరోగ్య కేంద్రంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవీ బాధితులకు మంగళారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. మానవత కమిటీ చైర్మన్ డాక్టర్ కేఎస్‌పీఎస్ వర్మ, దాతలు రేపాక ప్రవీణ్‌భాను, కొమ్ముల మురళీకృష్ణ, మానవత అధ్యక్షులు బొక్కా రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

లంకలకోడేరు పీహెచ్‌సీలో..

పాలకొల్లు సెంట్రల్: లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎం నవ్యజీవన్ ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమంలో టీబీ ముక్తి భారత్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా 20 మంది టీబీ బాధితులకు నిక్షయమిత్ర పోషకాహార కిట్లు అందజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు కోసూరి రామకృష్ణ ఆనందరాజు, జిల్లా టీబీ లెప్రసీ, ఎయిడ్స్ కంట్రోల్ అధికారి కె.రవికుమార్ పాల్గొన్నారు.

సిద్ధాంతం పీహెచ్‌సీలో..

పెనుగొండ: సిద్ధాంతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్తి భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబీ రోగులకు కిట్లు పంపిణీ చేశారు. టీబీ, లెప్రసీ, ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రాం అధికారి కె.రవికుమార్ తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్రామ సర్పంచ్ చింతపల్లి గనిరాజు (చంటి), వైద్యాధికారి డి.సుప్రియ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

పెనుగొండ : ఇలపర్రు హైస్కూల్లో విద్యార్థులకు మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. కిషోర్ బాలికలకు హెబీ పరీక్షలు నిర్వహించారు. జిల్లా గణాంకాధికారి ఎంపీ ప్రసాద్, డీపీహెచ్ఎన్ఓ వెంకటరత్నం, జిల్లా ప్రోగ్రాం అధికారి జి.సుభాష్, పీవీ భాస్కరరావు, దొమ్మేటి రాంబాబు పాల్గొన్నారు.